# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 06 సెప్టెంబరు, 2024 | పేజీలు : 06


## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



**ప్రజాపక్షం/కొల్చారం :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డు ప్రధాన కార్యక్రమంలో కొల్చారం మండలంకు చెందిన ఏగొండ, వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల, కె.నారాయణ, ప్రాథమికోన్నత పాఠశాల అప్పాజీపల్లి నుండి ఎంపిక కయ్యారు, వీరు జిల్లా కలెక్టర్ నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. జిల్లా విద్యాధికారి రాధా కిషన్, మండల విద్యాధికారి నీలకంఠం వీరిని శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

### తక్కళ్లపల్లి శ్రీనివాసరావుకు
## ఘనంగా సన్మానం




**ప్రజాపక్షం/హన్మకొండ :** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావును ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాపక్షం విలేకరులు గురువారం ఘనంగా సన్మానించారు. హన్మకొండ బాలసముద్రంలోని ప్రజాపక్షం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావును సన్మానించారు. నవచేతన గవర్నింగ్ బాడీ సభ్యులుగా, ఉమ్మడి జిల్లా ఇంచార్జిగా శ్రీనివాసరావు పత్రిక అభివృద్ధికి చేస్తున్న కృషిని వారు కొనియాడారు. జిల్లా ప్రజాపక్షం ప్రతినిది తోట సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, యాడ్ జిఎం మదన్, వివిధ జిల్లాల స్టాఫ్ రిపోర్టర్‌లు కోదాటి గోపి, చెరుకు సుధాకర్, అలగొండ రమేష్, ఎండి.ఉస్మాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్లలోచిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామానికి చెందిన సోలోత్ రాజేష్ నాయక్ బట్టల షాప్ ప్రారంభం, యువత సొంత వ్యాపారాలు పెట్టుకొని స్వయంకృషితో ఎదగాలని చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, టేశీదేవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో యువకుడు ఏర్పాటు చేసుకున్న బట్టల షాప్ ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగస్తుల కంటే వ్యాపారస్తులు అత్యున్నత స్థాయిలో ఎదుగు తున్నారు. చిట్యాల మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య, కొయ్యల చిరంజీవి, ఎలబోయిన రాజేందర్, వంగ నరేష్, బొల్లు సరొత్తం రెడ్డి, షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.



### విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో
## ఉపాధ్యాయుల పాత్ర కీలకం

కలెక్టర్ టిఎస్ దివాకర

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని, పాఠాలు బోధించడంతో పాటు మార్గదర్శకంగా ఉంటూ వారిలో స్ఫూర్తిని నింపాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన గురుపుజోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్‌చార్జి సంపత్‌రావులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు, జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అభినందించారు. విద్యార్థుల జీవితాలలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని వారికి పాఠాలు బోధించడంతో పాటు మార్గదర్శకంగా ఉంటూ వారిలో స్ఫూర్తిని నింపాలని అన్నారు. విద్యార్థులకు మంచి బోధన చేయడంతో పాటు విషయ పరిజ్ఞానం నేర్పించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి మరో పదిమందికి సహాయం చేస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విషయంలో సత్ప్రవర్తనతో ఉండాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఓపికతో మంచి విషయాలను నేర్పించాలని విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులు రియల్ హీరోగా నిలిచిపోతారని అదేవిధంగా విద్యార్థులు కూడా గొప్ప స్థాయికి ఎదిగితే తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఉపాధ్యాయులు సంతోషిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ తన విద్యాభ్యాసంలో తమ ఉపాధ్యాయులతో ఉన్న సన్నిహిత్యాన్ని వారు నింపిన స్ఫూర్తిని, ఉపాధ్యాయులను గుర్తు చేసుకొని సంతోషించారు. తాను కూడా ఒక మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చానని, తాను చదువుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ అందించిన స్ఫూర్తితో ఐఏఎస్ సాధించానని విద్యార్థులకు సూచించారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించనటువంటి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంనకు ఎంపికైన 15 మంది ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలలతో సత్కరించి సర్టిఫికేట్‌లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల సభ్యులు, టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ సర్వే నిర్వహించి సాగులో ఉన్న రైతులకు పట్టాలు అందించాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జాయింట్ సర్వే నిర్వహించి సాగులో ఉన్న రైతులకు పట్టాలు అందించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కలెక్టర్‌కు వెంకటాపూర్ పోడు రైతులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద ఎస్‌సి కులానికి చెందిన పోడు రైతులు గత 45 సంవత్సరాలుగా అదే గ్రామ శివారుకు చెందిన 368 సర్వే నెంబర్ భూమిలో పోడు సాగులో ఉంటున్నారు. అలాంటి వారిని ఫారెస్ట్ అధికారుల ఈ భూమి అటవీ శాఖది మీరు ఇందులో సాగు చేయవద్దని కేసులు కూడా పెట్టి జైలుకు పంపించారు. జైలు నుండి విడుదలయిన తర్వాత కూడా మోఖపైకి వెళ్లి సాగు చేసుకుంటున్నారు. అయినా అటవీ శాఖ అధికారులు భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అసలు ఆ భూమి అటవీశాఖది కాదు, అది రెవెన్యూ భూమి దానికి సర్వే నెంబర్ కూడా ఉంది. ఇలాంటి వాటిపైన అటవీశాఖ అధికారులు దాడులు చేయడం సరికాదన్నారు. ఇదే విషయం గురించి కలెక్టర్‌ను కలిసి వివరించగా రెవెన్యూ, అటవీశాఖ జాయింట్ సర్వే నిర్వహిస్తామని, రెవెన్యూ భూమి అయితే తప్పకుండా సాగులో ఉన్న వారందరికి అవకాశం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య, రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎండి అంజద్ పాష, సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇంజం కొమురయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాతంగి శ్యాంసుందర్, పోడు రైతులు రామస్వామి, నర్సయ్య, సమ్మయ్య, జ్యోతి, రమేష్, రజిత, అజయ్, వెంకట నర్సు,లక్ష్మి ,మొగిలి,సాంబమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్



# మహిళపై అత్యాచారం చేసిన నిందితుడిని ఉరితీయాలి



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** జైనూరులో ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన నిందితుడు మాగ్దుమ్‌ను ఉరితీయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ డిమాండ్ చేశారు. గురువారం వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ జైనూర్‌లో రెండు రోజుల క్రితం ఆదివాసీ మహిళ తన కుటుంబ సభ్యుల ఇంటికి రాఖీ కట్టడానికి ఆటో ఎక్కి వెళుతున్న సమయంలో ఎవరూ లేని నిర్మానుశంగా ఉన్న ప్రాంతంలోకి ఆటోను ఆపివేసి తనను కొట్టి బలవంతంగా లాకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసి చనిపోయిందని నిర్ధారించుకొని అక్కడి నుండి వెళ్లిపోయాడు. కొంత సమయం తర్వాత తనకు స్పృహ వచ్చి కొన ఊపిరితో పోరాడుతూ ఆదివాసీ మహిళ రోడ్డుపైకి వచ్చింది. అక్కడ నుండి స్థానికుల సహాయంతో హాస్పటల్ ఉట్నూరుకు అక్కడ నుండి ఆదిలాబాద్ అక్కడ నుండి హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. తాను ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఉంది కావున జైనూరుకు చెందిన గిరిజనేతరుడైన మాగ్దుమ్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ అత్యాచార కేసులు నమోదు చేసి వెంటనే ఉరిశిక్ష విధించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరుపున డిమాండ్ చేశారు. అతని కుటుంబాన్ని జైనూర్ నుండి ఖాళీ చేసి మైదాన ప్రాంతానికి పంపి వేయాలని తెలంగాణ ప్రభుత్వానికి, పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. జైనూర్ బంద్‌కు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ తరుపున మద్దతు తెలపడం జరిగిందన్నారు. జైనూర్‌లో ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన నిందితుడిని వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షుడు తుర్స కృష్ణబాబు, కార్యదర్శులు మడప సతీష్, కుర్సం శంకర్, తాటి అశోక్, మడకం రాజు, తాటి నాగరాజు, రఘు, మంజుల, శిరీష, ఆదివాసీ యువతీ,యువకులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలు శ్రేయష్కరం

## గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త



**ప్రజాపక్షం/గజ్వేల్:** కాలుష్య నిర్మూలనకు మట్టి వినాయకులను పూజిద్దామని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మండల కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు ఆయనకు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని కలుగుతుందని స్పష్టం చేశారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకర వాతావరణం కల్పించేందుకు ప్లాస్టిక్ నివారిద్దామని, భూమి, వాయువు, నీటి కాలుష్యం పట్ల అప్రమత్తంగా ఉందామని తెలిపారు. ఆలాగే నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరపాలని, ఎలాంటి ఆటంకం కలగాకుండా చూసుకోవాలని, విజయవంతంగా నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి నాగపురి రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొలిచెలిమె స్వామి, మండల అధ్యక్షులు నాగపురి బాబు, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు మల్లేశం, పోచయ్య, శేగ్గారి కొండల్, రమణాకర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డికు సన్మారం



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లను గురువారం గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ ఘనంగా సన్మానించారు. గజ్వేల్ మార్కెట్ అభివృద్ధి, రైతు ఆర్థిక అభివృద్ధి కోసం సమస్యల పరిష్కారం, పంటల మెరుగైన దిగుబడులు తదితర అంశాలలో తమ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరద ముంపుకు గురైన ఎన్ఎన్‌నగర్, డీకె నగర్, మైసయ్య నగర్ బాధితులకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్‌రావు మాట్లాడుతూ వరదల కారణంగా ముంపుకు గురైన బాధితులకు తాత్కాలిక ఉపశమనం చేకూర్చే కార్యక్రమాలు కాకుండా వరదలు రాకుండా నిపుణులతో సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. బాధిత కుటుంబాలు ఎవరూ బాధపడవద్దని మీకు ఎల్లప్పుడు అండగా కొండా దంపతులు ఉంటారని భరోసా కల్పించారు. లేబర్ కాలనీకి చెందిన కొండా మురళీధర్ రావు బాల్య మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 19వ డివిజన్ కాశిబుగ్గలోని శివాలయాన్ని సందర్శించి శివాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ శివాలయానికి సంబంధించి ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. కాశిబుగ్గ బతుకమ్మ బండ్ ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించి కబ్జా చేసిన ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** విద్యార్థులలో అజ్ఞానాన్ని తొలగించి, విజ్ఞానాన్ని అందించే వ్యక్తి ఉపాధ్యాయుడని, శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అ న్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ నన్ జయంతి పురస్కరించుకొని శ్రీవిద్య పాఠశాలతో పాటు, మండలంలోని వివిధ పాఠశాలల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ న్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు గిఫ్టులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గ్రామాల్లో ప్రతి ఇంటి ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీంతో వ్యాధుల దరిచేరవని వరంగల్ డిఎంహెచ్ఓ వెంకటరమణ అన్నారు. నర్సంపేట డివిజన్‌లోని దుగ్గొండి, నల్లబెల్లి, భానోజీపేట ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, నాచినపల్లి, భానోజిపేట 1, నర్సంపేటలోని డెంగ్యూ కేసుల ఏరియాలలో గురువారం ఆయన పర్యటించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈసందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వర్షాకాల ప్రభావం వలన అంటు వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువ్యాపు, రక్త విరోచనాలు, నీళ్ల విరోచనాలు, జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కావున ఉద్యోగులు, ఇంటింటి సర్వే చేసి జరగ్రస్తులకు గుర్తించి వెంటనే పరీక్షలు నిర్వహించి తగు చికిత్సలు అందించేలా చూడాలన్నారు. ఉద్యోగ సమయంను పాటించి హెడ్‌క్వార్టర్స్‌లో ఉండాలని హెచ్చరించారు. ప్రజలు స్వచ్ఛందంగా మురికినీటిని, నిల్వ నీటిని తొలగించాలని, దీంతో దోమలు వ్యాప్తి చెందే అవకాశాలు ఉంటాయన్నారు. వేడిచేసిన నీటిని సేవించాలన్నారు. వేడి ఆహారపదార్థాలను మాత్రమే భుజించాలన్నారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఏరియాలలో వైద్య సిబ్బంది, ఎంపిడిఓ సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బందిచే మురికి కాలువను శుభ్రం చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గ్రామాలో తిష్ట వేసి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంసిపిఐ(యూ) డివిజన్ సహాయ నాయకులు కొత్తకొండ రాజమౌళి అన్నారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేట గ్రామంలో ఎంసిపిఐ(యూ) నాయకులు పర్యటించారు. గ్రామంలో పేరుకపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ కాలువల్లో చెత్తా చెదారం పేరుకపోయిందని, వెంటనే తొలగించాలని, వీధి లైట్లు వెలగడం లేదని, వీధి లైట్లు లేకపోవడం మూలంగా రాత్రివేళల్లో విషపురుగులు వచ్చి ప్రజలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న క్రమంలో గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, గ్రామపంచాయతీ సిబ్బంది, స్పెషలాఫీసర్ల చొరవ తీసుకోని గ్రామాల్లో ఈగలు, దోమలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, శానిటేషన్ తదతర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలన్నారు. ఈకారక్యక్రమంలో ఎంసిపిఐ(యూ) జిల్లా కమిటి సభ్యులు కేశెట్టి సదానందం, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, ఆకుల రాజేందర్, కందికొండ సాంబయ్య, గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి ప్రభాకర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** సమాజ సేవకుడు, స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్‌ను ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకోని నర్సంపేట పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాలలో యాజమాన్యం శాలువా, పూలమాలతో ఘనంగా గురువారం సన్మానించారు.ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్‌జావీద్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు, బాలల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని, బాలలకు నిరంతరం సేవలందిస్తున్న సందర్భంగా ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకోని సన్మాన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈకార్యక్రమంలో విజ్‌డమ్ పాఠశాల నిర్వహకులు సయ్యద్ జహంగీర్, ప్రిన్సిపాల్ నాజీయా, ఫ్రీ స్కూల్ ప్రిన్సిపాల్ సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, ఉపాధ్యాయ సిబ్బంది హారిక, సూపర్‌వైజర్ రాజు, రిటైర్డ్ తెలుగు పండింట్ కృష్ణారావు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలంలోని రాజేశ్వర్‌రావు పల్లి గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సోమంచి ఉమాదేవి విద్యార్థులకు టీషర్ట్స్‌ను అందించగా, ఆటీషర్ట్స్‌ను మండల పంచాయతీ ఆఫీసర్ రాంమోహన్ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపిఓ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోని చదువులో రాణించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైనా వసతులు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదుల వీరస్వామి, ఏపీసీ చైర్ పర్సన్ బొజ్జ రాజమ్మ, పంచాయతీ కార్యదర్శి రజియా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ అత్యంత కీలకం

గజ్వేల్ సిఐ సైదా నాయక్



**ప్రజాపక్షం/గజ్వేల్:** డ్రగ్స్, గంజాయి వంటి మత్తు ప దార్థాలకు విద్యార్థులు బానిస కావద్దని గజ్వేల్ సిఐ సై దా నాయక్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణం లోని గీతాంజలి జూనియర్ కళాశాలలో విద్యార్థిని, వి ద్యార్థులకు మహిళ రక్షణ చట్టాలు, షీటీమ్ విధులు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మ వద్దని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, మహిళల భద్రత ప్రధానమని స్పష్టం చేశారు. చెడు అ లవాట్లకు బానిస కావొద్దని, తల్లిదండ్రుల కష్టాలు తెలు సుకొని ఇష్టపడి చదువుతూ ఉన్నతంగా ఎదగాలని, చదువు, సంస్కారం, క్రమశిక్షణ, గురువుల పట్ల గౌర వం ఉంటే ఉన్నత స్థితికి చేరుకోవచ్చని తెలిపారు. గం జాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉం డాలని, సామాజిక రుగ్మతలు, చెడు అలవాట్లకు బాని సలు కావద్దని సూచించారు. విద్యార్థి దశ ఎంతో కీల కమని, సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితం లో ముందడుగు వేయాలని చెప్పారు. ముఖ్యంగా గం జాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించే వారి స మాచారం పోలీసులకు తెలపాలని, మహిళలు, పిల్లలు పట్ల అవహేళన చేస్తే కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్స్ నందు చీటి వ్రాసి వేయాలని కోరారు. అనంతరం ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, గజ్వేల్ సిఐ సైదా, షీ టీమ్ బృందం సభ్యులను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మ దుసుదన్‌రెడ్డి, బృందం సభ్యులు శ్రీరాములు, శ్యామల, లావణ్య , రాంచంద్రారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులుకు డిక్షనరీలు అందించిన ఎస్ఐ సురేష్

**ప్రజాపక్షం / వేలేరు** : వేలేరు మండలకేంద్రానికి చెందిన గౌరిశెట్టి రాజన్న ఇదేపాఠశాలలో చదివి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి ఉపాధ్యాయుడుగా గత 37 సంవత్సరాలుగా సేవలు అందించడంతోపాటు ఆయన ముగ్గురు పిల్లలు కూడా ఇదేపాఠశాలలో చదివి ఉన్నత స్థానంలో నిలిచారు రాజన్నకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు వచ్చినం దున ఆయనను జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల సి బ్బంది ఘనంగా సన్మానం చేయడంతో పాటు ఈ పాఠశాలలో చదివే 50 మంది విద్యార్థులకు వేలే రు ఎసై సురేష్ డిక్షనరీలను పంపిణీ చేయడం జరి గింది పాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులుపాఠ శాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన మూడపు చంద్రమ్మ మృతిచెందగా వారికుటుంబ సభ్యులను మాజీకుడా డైరెక్టర్,బిల్ల యాదగిరి పరామర్శించి వారికుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందిం చి మాట్లాడారు మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు కుమార్(పాస్టర్) నరేష్, న ర్సయ్య, రాజయ్య ,భద్రయ్య, కాం గ్రెస్‌పార్టీ నా యకులు సంపత్‌రెడ్డి, చంద్రమౌళి, తిరుపతి, రాజ శేఖర్, వీరయ్య, మహిపాల్,శ్రీను, శ్రావణ్, రాకేష్, శ్రీకాంత్, సందీప్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట** :మండలంలోని చెంది గ్రామంలో ఇటీవలే శివన్నగారి భూపాల్ మరణిం చిన విషయం పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంత డబ్బులు 5 వేల రూపాయల ఆర్థిక సహా యాన్ని గురువారం చెంది బీఆర్ఎస్ నాయకుల చేతులమీదుగా అందజేశారు. బాధిత కుటుంబా నికి ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను కూడ అందించి అండగా నిలిచారు. ఈసంద ర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ శివన్న గారి భూపాల్ చిన్న వయసులో మరణించడం బాధాకరమని, ఆయన కుటుంబానికి మరింత అండగా ఉంటామన్నారు. ప్రతి బాధిత కుటుంబా నికి తన స్వంత డబ్బులతో సహకారం అందిస్తున్న తాజామాజీ జడ్పీటీసీ మహేష్ గుప్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, మల్లారెడ్డి, నవీన్ కుమార్, ఆంజనేయులు గౌడ్,పాల్గొన్నారు.

## వర్షాలకు ధ్వంసమైన రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం డిఇ శిరీష

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఇటీవల కురిసిన వర్షాలకు ధ్వంసమైన రహదారుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టి నట్లు పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం డిఇ తెలి పారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి, గట్లనర్సింగాపూర్, బొల్లోని పల్లి, వంగర, కొప్పూరు తదితర గ్రామాల్లో వర్షాలకు కొ ట్టుకుపోయిన రోడ్లను పరిశీలించారు. బొల్లోనిపల్లి గ్రా మానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం కాగా రహదారి, క ల్వర్టు నిర్మాణానికి రూ. 43లక్షల అంచనాతో ప్రభుత్వా నికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. భీమదేవరపల్లి క్రాస్ రోడ్డు నుండి ములుకనూరు అంగడి వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ.4లక్షల 50వేలు, కొప్పూరు నుండి జగన్నాథపూర్ రోడ్డు నిర్మాణానికి రూ.16లక్షల అంచ నాతో ప్రతిపాదనలు తయారు చేసి పంపించినట్లు మండ ల పంచాయితీ రాజ్ ఎఇ వినయ్ రెడ్డి తెలిపారు. ముత్తా రం నుండి తండా వరకు, ములుకనూరు నుండి నరహరి తండా వరకు రోడ్డు నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేసామని, రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణానికి అనుమ తులు రాగానే పనులు మొదలవుతాయని అన్నారు.

## చెరువులను తలపిస్తున్న పంట పొలాలు

నీట మునిగిన పంటలు..
ఆదుకోవాలని రైతుల వేడుకోలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదే వరపల్లి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చాలా గ్రామాల్లో పంటలు నీటమునిగాయి. పంట పొలా ల్లోకి నీటితో పాటు ఇసుక మేటలు చేరి రైతులకు తీవ్ర నష్టం కలిగించాయి. దింతో రైతులు దిక్కుతోచని పరిస్థి తిలో ఉన్నారు. మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు ఆగయ్య అనే రైతు తనకున్న రెండెక రాల భూమిలో వరి సాగుచేస్తున్నాడు. కాగా తీవ్రమైన వర్షాలకు రెండెకరాల పొలం పూర్తిగా నీరు, ఇసుకతో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేసాడు. పంట పెట్టు బడి శ్రమ మొత్తం నీళ్లపాలయిందని బోరున విలపిం చాడు. ప్రభుత్వ తమ పంటలను పరిశీలించి ఆదుకోవా లని కోరాడు. రైతులు నష్టపోయిన పంటలను కనీసం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వ్యవసాయ అధికా రులు రాలేదని వాపోతున్నారు. ప్రభుత్వం అధికారులను పంపించి తాము నష్టపోయిన పంటలను సర్వే చేయిం చాలని కోరారు.

## నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులనే పూజించాలి

ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల కరస్పాండెంట్ భగవాన్‌రెడ్డి

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** నవరాత్రి ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయుడు చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి అన్నారు. హసన్‌పర్తి మండలం లోని ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల గురించి విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో 13 ఏళ్ల నుంచి గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మట్టి వినాయక విగ్రహాన్ని పెట్టి పూజించడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామన్నారు. రానున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా రంగులతో చేసిన వినాయక విగ్రహాలు ప్రతి ష్టిస్తే పర్యావరణాన్ని, భూమిని, నీటిని కలుషితం చేస్తు న్నాయని దీనివల్ల భావితరాల వారికి హాని కలుగుతుం దని వివరించారు. మట్టితో చేసిన వినాయక విగ్రహాలను ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదన్నారు. 620 మంది విద్యార్థులు వారి తల్లి దండ్రులతో పాటు తన చుట్టుపక్కల వారు మట్టి వినా యక విగ్రహాలు పెట్టుకొని పూజించాలని తెలుపుతూ ఉత్త రాలు రాశారని, కాలుష్య రహిత వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని లేఖల ద్వారా విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇన్‌ఛార్జి వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన రైతుసంఘం నాయకులు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల నూతన తహసీల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కమలాద్రిని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రైతు సంఘం నాయకులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ ఆధ్వ ర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని పలు గ్రామాలలో నెలకొన్న భూ సమస్య లను త్వరితగతిన పరిష్కరించి రైతులకు, పట్టాదారు పాసుపుస్తకాలను అందించి, న్యాయం చేయాలని తహసీ ల్దార్ కు వివరించారు. అందుకు తాసిల్దార్ సానుకూ లంగా స్పందించి మండలంలో ఎలాంటి భూ సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని రైతు సంఘం నాయకులకు సూచించినట్లు తెలిపారు. ఈకార్యక్ర మంలో రైతుసంఘం జిల్లా నాయకులు మిరియాల చంద్రశేఖర్, అంజాగౌడ్, రమేష్ యాదవ్, ధర్మనాయక్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి ఎల్ఇడి టివి బహుకరణ



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని జెట్ చెరువు తండ గ్రామంలో గురువారం రోజున ప్రముఖ సంఘ సేవ కులు డాక్టర్ మోహన్ నాయక్ చేతుల మీదుగా అంగన్వాడి స్కూ ల్లో పిల్లల భవిష్యత్తు కోసం అక్షరాలు నేర్చుకునే విధంగా ఏబిసి డిలు వన్ టూ త్రీ లు సులువుగా నేర్చుకుంటారని ఎల్ఈడి టీవీని అంగన్వాడి స్కూల్లో అందించడం జరిగింది. మా గ్రామానికి చెందిన మంచి మనసున్న డాక్టర్ మోహన్ నాయక్ భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని తనకు గ్రామ ప్రజలం దరం రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, లౌక్యా ధనరాజ్, కిరణ్, మహేందర్, మహేష్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి గురవుతున్న చెన్నకేశవ ఆలయం



**ప్రజాపక్షం/పరకాల :** పరకాల పట్టణంలోని చెన్నకేశవ ఆలయం పాలకుల నిర్లక్ష్యానికి గురైందని ప్రజలు విమర్శిస్తున్నారు. పరకాల పట్టణంలోని 14వ వార్డు పరిధిలో ఉన్న చెన్నకేశవ ఆలయం పట్టణ ప్రజలకు ఎంతో ప్రాముఖ్యత గల ఆలయంగా భావిస్తారు. చెన్నకేశవ ఆలయ పరిసరాలు దుర్గంధాన్ని వెదజల్లుతూ ఉండటం పట్ల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. పరకాల మున్సిపాలిటీ పాలకవర్గం పట్టించుకోకపోవడంతో ఆ ప్రాంతం ప్రజలకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని వాపోతున్నారు. ఎంతో కాలంగా పరకాల పట్టణ ప్రజలు, మహిళలు చెన్నకేశవ ఆలయం ప్రాంగ ణంలో పూజలు ,బతుకమ్మ ఆటలు ప్రారంభించి ఆటలు ఆడే వారు. బతుకమ్మ ను అక్కడి నుండే మొదలుపెట్టి తొమ్మిది రోజుల అనంతరం నిమజ్జనం చేసేది. దేవాలయం వర్షపునీరుతో, చెత్తాచె దారంతో ఉండటం పట్ల స్థానికంగా ఉన్న ప్రజలు భక్తులు పాల కుల తీరుపై అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరో నెల రోజుల్లో బతుకమ్మ పండుగ ప్రారంభం అవుతుండడంతో స్థానికులు చెన్నకే శవ ఆలయ పరిసరాలు చుట్టు పేరుకుపోయిన దుర్గంధాన్ని చెత్తను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా జయకృష్ణ ఎన్నిక

**ప్రజాపక్షం/రాయపర్తి:** జనగామ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఐత జయకృష్ణ గురువారం ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా రాయ పర్తి మండల కేంద్రానికి చెందిన జయకృష్ణ జనగామ జిల్లా రఘు నాథపల్లి మండలం కిలాషాపురం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశా లలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ ఉపాధ్యాయు నిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కు పలు వురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

**ప్రజాపక్షం/టేక్మాల్:**మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ కీ॥ శే.కంకర శంక రమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారుడు కంకర బీరప్ప పాఠశాలకు ప్రింటర్ ను బహుకరించారు. అనంతరం వారిని పాఠశాల అధ్యా పక బృందం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఎండి సాజిద్ పాష, ఉపాధ్యాయులు బి.రాణి, మాజీ వార్డు మెంబర్ కొటంగారి శంకరయ్య, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లక్ష్మి, గ్రామ యువకులు పవన్, రాజు విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారలోప నివారణకు చర్యల్లో అంగన్‌వాడీలు భేష్

## ఐసిడిఎస్ ధూల్మిట్ట మండల సూపర్‌వైజర్ రేణుక



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** గర్బినీలకు పౌష్టికాహారం తప్పనిసరి అని, చిన్నారులకు వారి తల్లులకు పోషకాహార లోప నివారణ చర్యల్లో అంగన్‌వాడీ సెంటర్లు భేష్‌గా పనిచేస్తున్నాయని, ‘‘తల్లి పిల్లలకు ఆరోగ్య నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు’’ అని అంగన్‌వాడి కేంద్రాల ద్వార మంచి పౌష్టికాహారం లభిస్తుందని ఐసిడిఎస్ ధూల్మిట్ట మండల సూపర్‌వైజర్ రేణుక అన్నారు. ధూల్మిట్ట మండలం తోర్నాలలో గురువారం అంగన్‌వాడీ కేంద్రం ఆద్వర్యంలో ఏర్పటు చేసిన పోషణ మాసం వేడుకలలో బాగంగా గర్భిణీ స్త్రీలకు మరియు బాలింత తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహణ కల్పించారు. చిన్నారులకు పౌష్టిక ఆహారం అందిచాలని అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వాలు అంగన్‌వాడి చిన్నారుల వారి జన్మనిస్తున్న, ఇచ్చిన తల్లుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడూ అవగహాణ కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు 6నేలల వరకు తల్లిపాలు ఆ తరువాత పాలతోపాటుగా, సమతుల్య ఆహారంను అందించాలని, వారు అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయురాలు పద్మజ అంగన్‌వాడీ టీచర్ గౌతమి, ఆయా సులోచన, ఆశాకార్యకర్త అరణ, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గోంన్నారు.

## ఉత్సవాలు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** భినంనత్వంలో ఏకత్వంగా అందరు కలసి పండుగలను జరుపుకోవాలని చేర్యాల సిఐ శ్రీను, మద్దూరు సబ్ ఇన్స్పెక్టర్ షేక్ మహబూబ్‌లు పిలుపునిచ్చారు. గురువారం ధూల్మిట్ట మండల కేంద్రంలో సిద్దేశ్వర్ ఆద్వర్యంలో గ్రామపంచాయితీలో ఏర్పాటు చేసిన సుప్రభాత సోదరుల ( హిందు మరియు ముస్లీం ) శాంతి సమావేశం నిర్వహించారు. ఈ అవగాహణ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ మధుసూదన్‌తో కలసి సిఐ శ్రీను మాట్లాడుతూ... మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రశాంత వాతవరణంలో వినాయక చవితి, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలను జరుపుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల ప్రతిష్టచాలనుకునే వారు ప్రతి ఒక్కరు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు అన్నివేళల అందుబాటులో ఉంటూ పోలీసుల సహకారం అందజేస్తామని పోలీస్‌లు తెలియజేశారు. అలాగే శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు ప్రజలు తమకు సహకరించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ శ్రీను, మద్దూరు సబ్ ఇన్స్పెక్టర్ షేక్ మహబూబ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక, మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మాజీ జడ్పిటీసీ నాచగోని పద్మావెంకట్ గౌడ్, ఉప సర్పంచ్ లింగం తదితరులు పాల్గోన్నారు.

## బాధితులకు పరామర్శ

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బంజరుపల్లి గ్రామ శివారు ధర్మతండ లో కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగు పడగా తండకు చెందిన భూక్య తిరునాల్, భూక్య బాలు ల ఇండ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. అలాగే ఇంట్లోని కరెంటు ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్ ఫ్యాన్లు ఇతరత్రా సామాన్లు కాలిపోయయి. బాధితుల ను ఓదార్చిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, గ్రామానికి చెందిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర రాజు తో కలిసి ఇంటిని సందర్శించి వారిని పరామర్శించి శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డితో అలాగే తహసిల్దార్ తో మాట్లాడి తక్షణ సాయం అందేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. అశోక్ ఎండి.సర్వర్, ఎరుకల రాజు, కద్దూరి రవి, పొన్నాల నాగరాజు, బోడా రమేష్, భూక్యా రమేష్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను తిప్పికొట్టాలి

### బికెఎంయు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఉపాది హామీ పథకానిర్వీర్యం చేసేందుకు పన్నుతోందని కేంద్రం కుట్రని తిప్పి కోట్టాలని భారతీయ కేర్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్‌ఓ రజినికి మెమొరండం సమర్పించారు. ఈ సందర్బంగా బికెఎంయుజిల్లా అద్యక్ష కార్యదర్శిలు పి.వినోద ,తాజుద్దీన్‌లకు సంయుక్తంగా మాట్లాడుతూ ఎప్పుడైతే కేంద్రంలో భారీతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిందో అప్పటి నుండి జాతీయ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా ప్రతి సంవత్సరం కేటాయించే బడ్జెట్ను తగ్గిస్తుంది మరో పక్క పని దశాదిశను పూర్తిగా మార్చేసింది. ఉపాది హామీ కూలీలకు రెండు పూటలు పోటోలు దిగే పద్దతి లేకుండా మోడీ వచ్చిన తరువాత కొత్త పద్దతి తెచ్చారన్నారు. కేంద్రం కుట్రని రైతు కార్మిక సంఘాలు ఏకమై తిప్పి కొట్టాలి. సదాశివపేట లోపురిగుడెసెలు వేసుకుని ఉన్నా వారికి పట్టాలు పంఫిణి చేయాలి,అలాగే 50 సంవత్సరాలు నిండిన ఉపాది కూలీకి నెలకు 5వేలు పెన్షన్ మంజూరు చేయాలని, గృహలక్ష్మి పథకం కింద అర్హులైన వ్యవసాయ కూలీలకు గృహ నిర్మాణాకి 6 లక్షలు రూపాయాలు మంజూరు చేయాలని ఇల్లు లేని వ్యవసాయ కూలీలకు ఇళ్లస్థలాలు మంజురిచేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముస్తఫా పాండు, యాకూబ్, అలి చిరంజీవి మహబూబ్ అలీ ,పాషా పూలమ్మ శంకరమ్మ, లక్ష్మి, రాదా, వహీదా జ్యోతి దేవి బాయ్ అనసూజ తదితరులు పాల్గొన్నారు.

## వరస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**ప్రజాపక్షం/కొండాపూర్:** వరస దొంగ తనాలకు పాల్పడుతున్నటువంటి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు గురువారం కొండాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య తెలిపారు. వివరాల్లోకి వెళ్తే సూర్యపేట జిల్లా కరక్కయ్యల గూడెం గ్రామానికి చెందిన సన్నిద అంజనేయులు తండ్రి దుర్గయ్య, (30) అనే వ్యక్తి వరస దొంగతనాలకు పాల్పడుతూ జల్సాలకు అలవాటు పడాడు. ఇప్పటి వరకు పలు జిల్లాలో కలిపి సుమారు 30 దొంగతనాలు చేసినట్టు సీఐ తెలిపారు. నల్గొండ ,ఖమ్మం, వరంగల్ సూర్యాపేట, వికారాబాద్ మెదక్ సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలలో కేసులు నమోదు అయ్యాయి. ఇప్పటి వరకు చేసిన దొంగతనాల్లో 39.4 తులాల బంగారం 188 తులాల వెండి 9 లక్షల రూపాయలు నగదు 2 మోటర్ సైకిళ్లను అపహరించినట్లు తెలిపారు. రాత్రి వేళ్లలో తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడేవాడు. బుదవారం రాత్రి 9 గంటల సమయంలో మల్కాపూర్ ఎక్స్ రోడ్‌లో నిర్వహించిన హెవీకల్ చెకింగ్ సమయంలో కొండాపూర్ సిఐ చంద్రయ్య, ఎస్‌ఐలు హరిశంకర్, గౌడ్, రాజేశ్ నాయక్, సిసీ ఎస్ఐ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని పట్టుకొని 14.8 తులాల బంగారాన్ని స్వాదీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి సిఐ చంద్రయ్య రివార్డులను అందజేశారు. కార్యక్రమంలో కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య తో పాటు ఎస్ ఐలు హరి శంకర్ గౌడ్ రాజేష్ నాయక్ సిసిఎస్ ఎస్ఐ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటాం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** లోతట్టు ప్రాంతం ప్రజలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్‌లో వర్షకాలం వల్ల లోతట్టు ప్రాంతాల్లో నీట మునిగిన కాలనీ ప్రజల బాధలను చూసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు 4000 కుటుంబాలకు నిత్యాసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి బాధలు వచ్చినా నేనున్నాని ధైర్యం కల్పించారు. మీకు ఎలాంటి సమస్యలున్నా తీర్చుతానన్నారు. వర్ష కాలం సమస్య శాశ్వతంగా పరిష్కారం చేయడానికి బొంది వాగును రూ. 118 కోట్లతో అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్‌రాజ్, పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, తోట వేణుమాధవ్, తోట హరీష్, డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ల సంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిమల్ల రమేశ్, రాణాసింగ్, శ్రీనాథ్, మహేందర్, మాటేటి నవీన్‌కుమార్, శ్రీకాంత్, శ్రీను, డివిజన్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ ప్రవళిక, గట్టు రేఖ, భారతపు మమత, కొండా అభిమానులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

### ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** ఉపాధ్యాయుల సేవలు వెల కట్టలేనివని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియజకవర్గంలోని ఉపాధ్యాయులను సంగారెడ్డి శాసన సభ్యులు చింత ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి జీవితం ఆదర్శనీయమన్నారు. మాజీ సిడిసి చైర్మేన్ కాసాల బుచ్చిరెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌష్టికారంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/కొండాపూర్:** చెర్ల గోపులారం అంగన్ వాడి కేంద్రంలో పౌష్టికాహారంపై సూపర్వైజర్ శ్యామల అవగాహన కల్పించారు. మండల పరిధిలోని గొల్లపల్లి, చెర్లగోపులారం, అంగన్ వాడి కేంద్రాలలో గురువారం పౌష్టికాహర మాసోత్సవాల్లో భాగంగా మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ శ్యామల అంగన్ వాడి టీచర్లు అనసూయ అరుణ, శ్యామల మాట్లాడుతూ గర్బిణీలు బాలింతలు పోషక ఆహారంతో కూడిన ఆకుకూరగాయాలు పంటలను తిన్నడంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. చిన్నారులపై తీసుకోవాల్సిన పలు రకాల జాగ్రత్తలపై అవగాహనను మహిళలకు కల్పించారు.

## గృహ జ్యోతికి దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/నెక్కొండ:** గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నందున ఈ పథకం రాని వారు దరఖాస్తు చేసుకోవాలని ఏ ఇ చిరంజీవి అన్నారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యుత్ శాఖ అధికారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా ఇల్లు నిర్మించుకుని విద్యుత్ మీటర్ లేని నిరుపేదలకు కేవలం జిఎస్‌టి తో కలిపి రూ.938 లకే కరెంట్ మీటర్ అందిస్తుందని అన్నారు. బిపిఎల్ కిందకి వచ్చే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎక్కడికో మీ సేవకు వెళ్లాల్సిన అవసరం లేదని, చాలాన కట్టాల్సిన పనిలేదన్నారు. దరఖాస్తు చేసుకునేవారు రేషన్ కార్డు ఆధార్ కార్డు, నకలు కాపీ, చెల్లించి రశీదు తీసుకుంటే విద్యుత్ అనుమతి సదుపాయం కల్పిస్తామన్నారు. ఈనెల 17న ప్రారంభమయ్యే గృహ జ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు సబ్ స్టేషన్ కార్యాలయ సహాయక ఇంజనీర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## కాలిపోయిన 200 ఫ్యాన్లు టీవీలు, పెట్రోల్ బంక్ జనరేటర్

**ప్రజాపక్షం/నెక్కొండ:** శనివారం రాత్రి పడిన పిడుగుతో మండలంలోని దీక్షకుంట, పనికర, నెక్కొండ పట్టణంలో, గ్రామాలలో 200 సీలింగ్ ఫ్యాన్లు, టీవీలు, మండల కేంద్రంలోని సూర్య థియేటర్ పక్కన ఉన్న దుర్గా ఫిల్లింగ్ స్టేషన్లో ఇన్వెర్టర్, పెట్రోల్ పోసి మిషనరీలు, మొత్తం కాలిపోయాయి. పిడుగుపాటుతో లక్షలాది రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లింది. ఆలస్యంగా వెలుగు వచ్చిన వార్త, ప్రభుత్వం ప్రజల ఆస్తి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని పలు గ్రామాల బాధితులు కోరుతున్నారు.

## ఎలక్ట్రిసిటీకి నష్టం 20 లక్షలు

**ప్రజాపక్షం/నెక్కొండ :**శుక్ర, శని ఆదివారం కురిసిన భారీ వర్షాలతో ఈదురుగాలులతో పిడుగుపాటుకు మండలంలో 15 నుండి 20 కరెంటు పోల్లు విరిగిపోయినట్టు, 8 ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయయని, చాలా గ్రామాల్లో మైనర్ గా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ ఎలక్ట్రిసిటీ ఏఈ చిరంజీవి తెలిపారు. సుమారుగా 20 లక్షల పైన నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనా తెలుస్తుందని ఆయన అన్నారు. మా సిబ్బంది గ్రామాలలో గిరిజన తండాలలోఇంకాతిరుగుతూనష్టంఅంచనావెస్తున్నట్టు ఆయన తెలిపారు.

# చిన్న కాళేశ్వరం భూసేకరణ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూ సేకరణ ప్రక్రియ, అటవీ రెవెన్యూ భూములు రీ కన్సలేషన్ తదితర అంశాలపై రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, రెవెన్యూ, ఇరిగేషన్ భూముల సమస్య పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి నివేదికలు అందచేయాలని సూచించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువలు నిర్మాణానికి బీర సాగర్ నుండి అవసరమైన ఇసుక కేటాయింపులు చేయాలని తెలిపారు. రెండో దశ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల కొరకు పీసీసీఎఫ్ కు ఇరిగేషన్ ఎస్ఈ ద్వారా ప్రతిపాదనలు అందచేయాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 4 మండలాల్లోని 45,280 ఎకరాల ఆయకట్టు సాగుకు నిరందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు అని, 14 చెరువులు ద్వారా 63 గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించబడుతుందని అన్నారు. అటవీ, రెవెన్యూ భూముల వివరాలను మండల వారిగా సర్వే నంబర్స్ ప్రకారం సమీక్షించారు. సమస్య శాశ్వత పరిష్కారానికి ఇరు శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి వసంత, ఆర్డిఓ మంగిలాల్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, మెగా ప్రాజెక్టు పిఓ పాషా, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో గురువారం బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. బాలవికాస కోఆర్డినేటర్ అల్వాల శోభ, మహేశ్వరి, రూప ఆధ్వర్యంలో జన వికాస ద్వారా హన్మకొండలోని ల క్ష్మీ నరసింహ హాస్పటల్ వారు ఎల్లాపూర్ గ్రామంలో కేవలము మ హిళలకు మాత్రమే ఉచిత ఆరోగ్య శిబిరం పెట్టడం జరిగినది. ఈ ఉచిత ఆరోగ్య శిబిరములో డాక్టర్ తేజ్ మేడం, నర్సులు పాల్గొన్నా రు. ఎల్లాపూర్‌లో ఉచిత శిబిరం పెట్టినందుకు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ అత్యధిక మంది వచ్చి సద్వినియోగం చేసుకున్నారు.

## గొర్రెల కాపర్లకు పరామర్శ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన ఉప్పుల చంద్రయ్య యాదవ్, మహ్మద్ అంకుష్ జీవనోపాధిగా గొర్రెలను పెంపకం చేసుకుంటూ జీవిస్తుండగా మూడు రోజుల క్రితం కడవెండి మూలవాగు, యశ్వంతపురం వాగు పరిధిలో వెళ్లగా భారీ వర్షం రావడంతో భారీ వరదలతో వాగు రావడంతో దాదాపుగా 180 గొర్రెలు, ఇద్దరు కాపర్లు నీటిలో చిక్కుకోగా స్థానికుల సహాయంతో ఇద్దరు కాపరులను, కొన్ని గొర్రెలను కాపాడడం జరిగింది. గొర్రెల మేకల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ దుదిమెట్ల బాలరాజు వారిని గురువారం పరమర్శించి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నష్టపరిహారం అందించి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, నాయకులు మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రజాప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** పేదలకు ఆర్థిక భరోసాను ప్రజాప్రభుత్వమైన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం నర్మెట మండలంలోని వెల్దండ, అమ్మాపూర్ గ్రామాలలో నిరుపేదలు అనేక రకాల వ్యాధులతో బాధపడుతుండగా వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు కాగా ఈ విషయాన్ని వారు కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా దాదాపు రూ.1.50లక్షలను మంజూరు చేయించడం జరిగింది. వీటిని బాధితులు బాలగోని రాజు, నర్సింగరావు, చెక్కిళ్ల వెంకటేశ్వర్లకు కిరణ్‌కుమార్ అందజేశారు. అనంతరం బాధితులు సీఎం రేవంత్‌రెడ్డికి, కిరణ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్మెట మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ, మాజీ ఎంపీపీ జయరాం నాయక్, మండల అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు పరుశరాములు, వెల్దండ గ్రామశాఖ అధ్యక్షులు నర్సింహులు, నర్మెట పట్టణ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు బాలనర్సు, రమేష్, రాజ్‌కుమార్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసోబుకు ఘనంగా నివాళి

**ప్రజాపక్షం/కాజీపేట :** మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యులు, కామ్రేడ్ ఏసోబ్ అలియాస్ రణదేవ్ దాదా చత్తీస్ ఘడ్ లో జరిగిన ఎన్కౌంటర్ లో మృతిచెందిన విషయం తెలిసిందే. గురువారం ఆయన మృతదేహాన్ని కాజీపేట మండలం గ్రామానికి తీసికొని వచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు విప్లవ జోహార్లు అర్పించారు. మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్. ఏసోబ్ స్వగ్రామం నందు అంత్యక్రియలు నిర్వహించగా, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.ఏసోబు అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.

## సురేందర్‌రెడ్డికి బెస్ట్ టీచర్ అవార్డు

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హన్మకొండ బాల సముద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరు సురేందర్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు.ఐటిడిఎ పిఒ చిత్ర మిశ్రా చేతుల మీదుగా ఈ అవార్డును గురువారం గురుపూజోత్సవం సందర్భంగా సురేందర్ రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐటిడిఎ పిఒ చిత్ర మిశ్రాతో పాటు స్పెషల్ అబ్జర్వర్ ఎం.ఎర్రయ్య, ఈ వరంగల్ డిటిడిఒ సౌజన్య, హన్మకొండ, జనగాం డిటిడిఒ ప్రేమకల, ఎసీఎంఒ, స్టేట్ జిహెచ్ఎంఎస్ అధ్యక్షులు ఎల్.శ్రీరాములు తదితరుల సమక్షంలో సురేందర్ రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు.

## సిఎం సహాయనిధికి విరాళాల సేకరణ

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదల్లో నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి సీఎం సహాయనిధికి అందజేసేందుకు వ్యాపార, వాణిజ్య సముదాయాలలో విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితుల్ని తమ వంతు సహాయంగా సీఎం సహాయనిధికి అందజేసేందుకు విరాళాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. వరద బాధితుల్ని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సీఎం సహాయనిధికి తమకు తోచిన సాయంగా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ పేర్ని ఉషా రవి, కాంగ్రెస్ మండల నాయకులు తోటకూరి రమేష్ యాదవ్, జీడికంటి రాజకుమార్, గుగులోతు కొమురెల్లి, రంగు రాజు గౌడ్, మహమ్మద్ యాకూబ్ పాషా, కడారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సహకరిస్తే, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ లోని ఐడివోసీ మీటింగ్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మనం చదువు చెప్పే పిల్లల భవిష్యత్ మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఎంత విజ్ఞానవంతులైన విద్యార్థులను తయారు చేస్తే సమాజం అంత బాగుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బడుగు, బలహీన వర్గాల వారే ఉంటారని, వారికి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యా యుడు కృషి చేయాలన్నారు. ఒకపేద కుటుంబం ఉన్నత కుటుంబంగా ఎదగాలంటే చదువు ఎంతో ముఖ్యమని, అలాంటి పేద విద్యార్థులకు ఉపాధ్యాయులే మంచి మార్గాన్ని చూపెట్టాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం రూ.10 కోట్లు ఇస్తే వాటిలో 3 కోట్ల 70 లక్షల గురుకుల పాఠశాలల అభివృద్ధికి కేటాయించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తరువాత గురువులకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. తన తల్లిదండ్రులు ఇద్దరు గురువులేనని అన్నారు. ఉపాధ్యాయులు ఎంతో విజ్ఞాన వంతులని సమజానికి దిక్సూచి అని అన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి రోల్ మోడల్ అని, విద్యార్థుల భవిష్యత్ తరగతిలో తీర్చి దిద్దే గురువుల రుణం ఎప్పటికి తీర్చుకోలేమని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 37 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి వామపక్ష పార్టీల అందోళన



**ప్రజాపక్షం /గార్ల:** మండలంలో ఆరు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాకాల చెక్ డ్యాం పొంగిపొర్లుతున్న తరుణంలో రాంపురం, మద్దివంచ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టే బోయిన శ్రీనివాస్ ,సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్,జడ సత్యనారాయణ,సక్రు,లు డిమాండ్ చేశారు. చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చెక్ డ్యాం వరదలో మంగళవారం సిపిఐ,సిపిఎం, ఎన్డి వామపక్ష పార్టీల అధ్వర్యంలో అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తక్కువ ఎత్తులో ఉన్న చెక్ డ్యాం పై వరదనీరు అధికంగా ప్రవహిస్తుండడం తో సుమారుగా 10కిపైగా గ్రామాల ప్రజలు రహదారి లేక డోర్నకల్, బయ్యారం ప్రాంతాల మీదగా వ్యయ ప్రయాసలకు కూడి రాకపోకలు సాగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. యుద్ధ ప్రాతిపాదికన చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కు నిధులు మంజూరు చేసేలా స్దానిక మంత్రులు, ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీ,అధికార పార్టీకి చెందిన నాయకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కోటగుళ్లలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గణపురం:** వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసిన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ తో ప్రత్యేక అనుబంధం ఉంటుందని హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. గురువారం ఆయన తో పాటు హైకోర్టు అడ్వకేట్ కశ్యప్ కోటగుళ్లను సందర్శించి నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటగుళ్లతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందని వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కోటగుళ్ల గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సాయి చైతన్య కశ్యప్ లను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సు వేడుకలను నిర్వహించడం జరుగుతుందని మౌలానా ఇద్రస్ అలీ ఖద్రీ, మాజీ కౌన్సిలర్ ఎండీ ఎజాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పాత ఈద్గా వద్ద ఉన్న దర్గా హజ్రత్ అబ్దుల్లా బాబా రహమతుల్లా ని సాండల్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ దర్గా ముట్టవలి ఇంటి నుండి తీయడం జరిగింది అడ్వకేట్ ఎండీ జమాల్ షరీఫ్, అబ్దుల్ రహమాన్ షకీల్, సయ్యద్ జహంగీర్, సయ్యద్ వహీద్, ఇక్బాల్, కౌన్సిలర్ సమద్, అఖిల్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్ : భూపాలపల్లి డిఎస్‌పి ఎ.సంపత్ రావు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు భూపాలపల్లి డి.ఎస్.పి ఏ సంపత్ రావు తెలిపారు. భూపాలపల్లి డి.ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి ఏ.సంపత్ రావు మాట్లాడుతూ, గురువారం ఉదయం 06:30 గంటలకు గంజాయి రవాణా గురించి నమ్మదగిన సమాచారం మేరకు భూపాలపల్లి డిఎస్పీ ఏ.సంపత్ రావు సూచనతో చిట్యాల సిఐ డి.మల్లేష్ పర్యవేక్షణలో ఘనపూర్ ఎస్ఐ అశోక్ సిబ్బందితో రవి నగర్ గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బస్వరాజు పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దాసరి రాములు (55) పద్మశాలి వృత్తి ఆటో డ్రైవర్ మిట్ట పల్లి ప్రశాంత్ (28) తండ్రి బిక్షపతిలు



నుమానాస్పద స్థితిలో ఆటో ను తనిఖీ చేస్తుండగా డ్రైవర్ సీటు కింద పసుపు రంగు కవర్లో దాదాపు 2 కేజీల గంజాయి కనిపించగా వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, వీరు సంపాదించే డబ్బులు వారి జల్సాలకు సరిపోకపోవడంతో గత కొద్ది రోజులుగా ఒరిస్సా లోని మల్కనగిరి జిల్లాలో కొండపరివాహ ప్రాంతంలో రమేష్ అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి దీనిని గణపురంలో పేర్కొన్నారు. గంజాయి నియంత్రణకు ప్రజలు సహకరించాలని, పూర్తి స్థాయిలో నియంత్రించుటకు పోలీసు యంత్రాంగం కష్టపడుతుందనీ, గంజాయి పై ప్రత్యేక నిఘా పెట్టి నిర్మూలనకు కృషి చేస్తుందనీ, గంజాయి కి సంబంధించిన ఏ సమాచారం ఉన్నా డయల్ 100 ద్వారా గాని స్థానిక పోలీసు అధికారికి చేరవేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ రెండు కేజీల గంజాయి పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వర్తించిన చిట్యాల సిఐ డి. మల్లేష్, ఘనపూర్ ఎస్సై అశోక్, సిబ్బంది రాజు, నేతాజ్, శ్రీనివాసులు, యాకేష్ లను భూపాలపల్లి డిఎస్పీ ఏ. సంపత్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వరం లాంటిదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ, భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 62 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.62,07,192/- విలువ గల చెక్కులను గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశా రు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, పేద ప్రజలకు ఎంతో అండగా



కళ్యాణలక్ష్మి పథకం నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ ఇస్లావత్ దేవన్, పిప్పాల రాజేందర్, బుర్ర కొమురయ్య, రూరల్ అధ్యక్షులు రామచంద్రయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, పట్టణ కౌన్సిలర్లు, అధికారులు ఉన్నా రు.

చిట్యాల/రేగొండ/కొత్తపల్లిగోరి/మొగుళ్లపల్లిలలో పంపిణీ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు గురువారం చిట్యాల, రేగొండ, కొత్తపల్లిగోరి,మొగుళ్లపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా నాయకులు దొడ్డి కృష్ణయ్య, ఓరం సమ్మయ్య, మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాపక్షం/చిట్యాల : ఆసుపత్రిలో కి వైద్య సేవల కోసం ఆపదలో వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులకు సూచించారు. చిట్యాలలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో గురువారం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ తో కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మెడిసిన్ మెరుగైన వైద్యం శానిటేషన్ గూర్చి అడిగి తెలుసుకుని ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందే విధంగా చూసుకోవాలని, పేషెంట్లకు తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఇతర శాఖల అధికారులు, ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లనేలపై ఉద్యమించిన ఎర్ర సూర్యుడు కొమురయ్య

### ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బొగ్గు గని నల్ల నేలలపై కార్మిక హక్కుల సాధనకై ఉద్యమించిన ఎర్ర సూర్యుడు కార్మిక నేత మనుబోతుల కొమురయ్య అని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ కొనియాడారు. జయశంకర్ భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5ఇంక్లైన్లో ఫిట్ సెక్రటరీ తిరుపతి అధ్యక్షతన కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో, భూపాలపల్లి ఏరియా అన్ని మైన్స్ లపై కార్మిక నేత మనుబోతుల కొమురయ్య 28 వ వర్ధంతి సందర్భంగా అన్ని మైన్స్ డిపార్ట్మెంట్ లలో వర్ధంతి ని వేడుకలు ఏఐటియూ సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రాంచ్ కార్యదర్శి రమేష్ పాల్గొని ముందుగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుబోతుల కొమరయ్య ప్రాథమిక విద్యను అభ్యర్థిస్తున్న సమయంలోనే బొగ్గు గని కార్మికుల కష్టాలను కళ్లారా చూసి చలించిపోయిన వ్యక్తి అని అన్నారు. 1940 లో కొత్తగూడెం మెయిన్ వర్క్ షాప్ టర్నర్ గా తన ఉద్యోగ ప్రస్తావనాన్ని సాగించాడని పేర్కొన్నారు. అదేవిధంగా 44 సంవత్సరాల ఏకతాటిగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పనిచేశాడని, సింగరేణిలో పెన్షన్ విధా



నాన్ని, లాభాల వాటా సాధించిన ఘనత కొమరయ్యకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఏఐటియుసి నాయకులు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఎండి ఆసిఫ్ పాషా, పి.నారాయణమూర్తి, కే తిరుపతిరెడ్డి వై ప్రకాష్, యు కుమారస్వామి, ఎన్.నాగేంద్రబాబు, ఎన్. సత్తి, వి.రాజేందర్, టి.రమేష్, కూరపాటి శ్రీనివాస్, ఎం.చంద్రయ్య, బెల్లం శ్రీనివాస్, సిహెచ్ రామచందర్, ఎం రజినీకాంత్, బి.వీరన్న, కే.రాజేందర్ కేటీకే 1 ఇంక్లైన్లో లో జి.శ్రీనివాస్, సదయ్య, ఏటికే 6లో నూకల చంద్రమౌళి, పి శ్రీనివాస్, ఏరియా ఆసుపత్రిలో తాళ్ల పోషం, ఎన్ రమేష్,కెటికె 8లో ఎం విజేందర్, ఎల్ శంకర్, ఏరియా వర్క్ షాప్ లో రవికుమార్, డి.శ్రీనివాసులు కార్మికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు పరామర్శ

ప్రజాపక్షం/మంగపేట : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు



మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల సత్యనారాయణ తిమ్మంపేట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ బోడ ప్రవీణ్ కొన్ని రోజులు అనారోగ్య బారిన పడటం వలన వారికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగపేట మండలం మాజీ ప్రధాన కార్యదర్శి మైప లాలయ్య ఐఎన్‌టిసి మంగపేట మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతయ్య, తిమ్మంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోనె నగేష్, సీనియర్ నాయకులు బోడ రామచంద్రం పాల్గొనడం జరిగినది.

## రూ.19వేల విలువగల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

ప్రజాపక్షం/దేవరుప్పుల:రూ.19వేల విలువగల గుట్కా ప్యాకెట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ స్వాధీనం చేసుకున్న సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో పాన్‌షాప్ నిర్వహిస్తున్న బాబు నవీన్ వద్ద నుండి రూ.19వేల విలువైన ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేశామన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని టీపీసీసీ మాజీ కార్యదర్శి, పాలకుర్తి మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని ఇటీవల శాసనసభలో ప్రస్తావించిన విషయం తెలిసిందేనన్నారు. గతం లో పేరు మార్పు చేసినప్పటి నుండి తెలంగాణ వాదులు ఈ విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరుతున్నారన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పేరును పాలమూరు విశ్వవిద్యాలయానికి పెట్టాలని కోరారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన ఎండీ నసీమా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో మృతురాలి కుటుంబ సభ్యులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూతనందించారు. గురువారం బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి హరీష్‌లు అందజేశారు.

## అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్

ప్రజాపక్షం/జఫర్‌గడ్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని లయన్స్‌క్లబ్ శివునిపల్లి అధ్యక్షుడు లయన్ మహ్మద్ దస్తగిరి అన్నారు. గురువారం మండలంలోని హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి చైర్‌పర్సన్ లయన్ మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా దస్తగిరి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు, వృద్ధులకు అనేక సేవా కార్యక్రమాలను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం, లయన్స్‌క్లబ్ ఆఫ్ శివునిపల్లి చార్టర్ అధ్యక్షుడు, ప్రోగ్రాం చైర్మన్ మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వేలాది క్లబ్బులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అదే కోవలో శివునిపల్లి క్లబ్ కూడా అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ కార్యదర్శి లయన్ గౌరిశెట్టి అనిల్, ఉపాధ్యాయులు పసునూరి కవిత, గాదె వెంకటస్వామి, వెంగల జితేందర్, దామెర ఉపేందర్, మోదుగు వనజాత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాజేంద్రం, గువ్వల గూడెం హెచ్‌ఎం పిట్టల మహేందర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఎల్‌ఒసి అందజేసిన కొమ్మూరి

ప్రజాపక్షం/తరిగొప్పుల: నర్మెట మండల కేంద్రానికి చెందిన మడిపెద్ది శ్రీనివాస్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స కొరకు చేరడం జరిగింది. శ్రీనివాస్ వైద్యాని కి ఖర్చులు భరించలేక వారి కుటుంబ సభ్యులు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురే ఖ మంజూరు చేసిన రూ.2,50, 000లమంజూరు చేయగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సహాయాన్ని ఎల్‌వోసీ రూపంలో అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం వద్ద శాంతించిన గోదావరి

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం తీరం వద్ద గురువారం గోదావరి తగ్గుముఖం పట్టి శాంతించింది. గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి భారీగా వరద తాకిడి పెరిగి పుష్కర ఘాట్ తీరం వద్ద ఉధృతంగా ప్రవహించి పరవళ్ళు తొక్కిన గోదావరి క్రమేపీ గోదావరి శాంతించి తగ్గుముఖం పట్టి వరద ప్రవాహం కొనసాగుతోంది. గోదావరి ఉధృతి శాంతించి తగ్గుముఖంపట్టడంతో జిల్లా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుడి పుట్టినరోజు వేడుకలు

ప్రజాపక్షం/రేగొండ : తెలంగాణ ఉద్యమ కారుడు పున్నం రవి పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.



మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి పున్నం రవి తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశాడు. కాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ యూత్ నాయకులు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై పున్నం రవితో కేక్ కట్ చేయించారు. అనంతరం పలువురు పున్నం రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, నాయకులు రాజు, బ్రహ్మం, కిరణ్, తరుణ్, సురేందర్, కార్తీక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులకు మెడికల్ క్యాంపును డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాం నర్సయ్య, వైద్య సిబ్బంది రమణమ్మ, డెబోరా శ్రీనివాస్, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.